క్లుప్తంగా

గ్రామాల అభివృద్ధే లక్ష్యం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

న్యాల్‌కల్(జహీరాబాద్): గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని శివశంకరయ్యస్వామి, భాస్కర్, వెంకట్, బస్వరాజ్ అన్నారు. న్యాల్కల్‌లో సీసీ రోడ్డు పనులను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా శివశంకరయ్యస్వామి, భాస్కర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామాల రూపురేఖలు మారిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సత్యనారాయణ, శ్రీనివాస్, బస్వరాజ్, ఇసాం పటేల్, మక్సూద్ మియా, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న శ్రీకాంత్

రాయికోడ్(అందోల్): జంమ్గి గ్రామానికి చెందిన పి.శివకుమార్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బీఆర్ఎస్ మండల నాయకుడు శ్రీకాంత్ అందజేశారు. లబ్ధిదారుడు గతంలో అనారోగ్యానికి గురై వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందాడు. దీంతో అతను స్నేహితుల సహాయంతో సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60వేల చెక్కును గురువారం అందజేశారు.

'తెగుళ్ల నివారణకు చర్యలు'



రైతులతో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

జహీరాబాద్ టౌన్: తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకోవాలని శాస్త్రవేత్త విజయ్ కుమార్ పేర్కొన్నారు. జహీరాబాద్ వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన శుక్రవారం క్షేత్రపర్యటన నిర్వహించారు. మండలంలోని కొత్తూర్ (బి) గ్రామంలో సాగువుతున్న చెరకు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా బసంత్‌పూర్–మామిడి పంటల పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త విజయ్‌కుమార్ చెరకు పంటకు ఆశించే తెగుళ్లు, సాంకేతిక అంశాల గురించి రైతులకు వివరించారు. అనంతరం రైతుల అనుమానాలను ఆయన నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీఏ భిక్షపతి, సర్పంచ్ జగన్‌మోహన్‌లు పాల్గొన్నారు.

పోలీస్ పహారాలో సర్పంచ్ అంత్యక్రియలు

కల్హేర్(నారాయణఖేడ్): అనుమానాస్పదంగా మృతి చెందిన మహదేవుపల్లి సర్పంచ్ నాగధర పాపయ్య అంత్యక్రియలు నిర్వహించారు. బీఆర్ఎస్‌కి చెందిన సర్పంచ్ మృతి పట్ల అనుమానాలు నెలకొనడంతో అనుమానితుల ఇళ్లపై దాడులు జరిగే అవకాశం ఉందని సమాచారంతో కంగ్టీ సీఐ రాజశేఖర్ మహదేవుపల్లి గ్రామంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం ఆస్పత్రిలో పోస్టు మార్టం అనంతరం అంత్యక్రియలు జరిపేందుకు మృతదేహన్ని గ్రామానికి తరలించారు. అనుమానితుల ఇంటి వద్ద దాడులు జరిగే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా పోలీస్ పహారా పెట్టారు. సీఐ రాజశేఖర్, ఎస్‌ఐలు ప్రశాంత్‌కుమార్, లక్ష్మణ్, నారాయణ, తదితరులు పరిస్థితిని పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మహదేవుపల్లి గ్రామ శివారులో సర్పంచ్ పాపయ్య అంత్యక్రియలు పూర్తి చేశారు.

ఎరుకల సంఘం కన్వీనర్‌కు సన్మానం



వేణుగోపాల్, కులసంఘం పెద్దలను సన్మానిస్తున్న రాయిపల్లి గ్రామస్తులు

జహీరాబాద్ టౌన్: ఎరుకల సంఘం నియోజకవర్గ కన్వీనర్‌గా కెంపుల వేణుగోపాల్ ఎన్నికైన సందర్భంగా శుక్రవారం అతణ్ని సన్మానించారు. రాయిపల్లి(డి) గ్రామానికి చెందిన కెంపుల వేణుగోపాల్ ఎరుకల సంఘం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. దీంతో నియోజవకర్గం కన్వీనర్‌గా అతణ్ని కుల సంఘం పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కేజీబీవీ వట్‌పల్లికి అందని ద్రాక్షే?

- అనుమతుల్లేకుండానే విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ
- చివరి నిమిషం వరకు ఎదురుచూసి అందోల్‌లో చేర్పించిన అధికారులు
- సర్కారు మౌఖిక ఆదేశాల పేరిట హడావిడి .. ఆలస్యంగా వెలుగులోకి



వట్‌పల్లి (అందోల్): బాలికలు ఉన్నత విద్యనభ్యసించేలా వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా పాఠశాలలను మంజూరు చేస్తున్నది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని బాలికలకు ఉన్నత విద్య అందని ద్రాక్షగానే ఉండడంతో ప్రభుత్వం ప్రత్యేకంగా గురుకులాలు, కస్తూర్బాగాంధీ వంటి హాస్టల్ వసతితో కూడిన విద్యాలయాలను ఏర్పాటు చేసింది. వట్‌పల్లి మండలానికి కేజీబీవీ మంజూరైనట్లు అధికారులు చెప్పారు. పాఠశాలను నిర్వహణకు ప్రైవేట్ భవనాన్ని ఎంపిక చేసి విద్యార్థుల నుంచి అడ్మిషన్‌కు దరఖాస్తులు స్వీకరించగా, ప్రభుత్వం నుంచి మంజూరు పత్రం రాకపోవడంతో చేతులు కాల్చుకుని, వారి తప్పు సరిదిద్దుకునే ప్రయత్నంలో అందోల్ కేజీబీవీ పాఠశాలలో చేర్పించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. (2016లో) నూతనంగా ఏర్పాటైన వట్‌పల్లి మండలానికి కస్తూర్బాగాంధీ పాఠశాల అవసరమని భావించిన అధికారులు అందుకు అవసరమైన 2 ఎకరాల స్థలాన్ని కూడా అప్పట్లో పరిశీలించారు. ఎంఆర్‌సీ భవనం కోసం కూడా 20 గుంటల స్థలాన్ని గుర్తించారు. ఎంఆర్‌సీ భవనాన్ని ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మాణం చేపట్టగా, కస్తూర్బా గాంధీ పాఠశాల ఏర్పాటుకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయారు. కానీ 2022–23 విద్యాసంవత్సరానికి (కేజీబీవీ) కస్తూర్బా గాంధీ పాఠశాల మంజూరవుతుందంటూ అధికారులు విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, ఒక్కరినీ జాయిన్ చేసుకోకుండా అందోల్‌లోని కేజీబీవీలో అడ్మిషన్ చేయించడం గమనార్హం.

70 మంది విద్యార్థుల దరఖాస్తులు

వట్‌పల్లి మండలానికి కేజీబీవీ మంజూరైనట్లు విద్యాశాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. ఉన్నతాధికారులు కేజీబీవీ మంజూరవుతుందని అందుకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని సమాచారం అందడంతో విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. 2022–23 విద్యాసంవత్సరానికి గాను 6, 7వ తరగతుల నిర్వహణకు సుమారుగా 70 మంది వరకు విద్యార్థులు వట్‌పల్లి కేజీబీవీలో అడ్మిషన్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పాఠశాల నిర్వహణ కోసం అద్దె భవనం కోసం మండలంలోని డాన్‌బాస్కో పాఠశాల భవనాన్ని పరిశీలించి ఎంపిక కూడా చేశారు. గత సంవత్సరం జూన్ నెలలో విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించగా అక్టోబర్ వరకు అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఆన్‌లైన్‌లో విద్యార్థుల వివరాలను నమోదు చేయలేదు.నాలుగు నెలల గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి మంజూరుకు సంబంధించి ప్రొసీడింగ్ రాకపోవడంతో దరఖాస్తు చేసుకున్న వారందరినీ ఆలస్యంగానే అందోల్‌లోని కేజీబీవీ పాఠశాలలో చేర్పించారు.

కేజీబీవీ మంజూరు కాలేదు..

వట్‌పల్లి మండలానికి ఇంకా కేజీబీవీ పాఠశాల మంజూరు కాలేదు. గత సంవత్సరంలో వట్‌పల్లికి కేజీబీవీ మంజూరవుతుందని నిర్వహణకు ఏర్పాట్లు చేయండని ప్రభుత్వం నుంచి మౌఖిక సూచనలు అందడంతో ఆర్‌పీఎం, మండల విద్యాశాఖ అధికారులు కలిసి డాన్‌బాస్కో పాఠశాల భవనాన్ని పరిశీలించాం. విద్యార్థుల నుంచి దరఖాస్తులను కూడా స్వీకరించాం. ప్రభుత్వం నుంచి కేజీబీవీ మంజూరైనట్లు ఎటువంటి ప్రొసైడింగ్ లేటర్ రాలేదు. దీంతో దరఖాస్తులు తీసుకున్న వారిని అందోల్ కేజీబీవీలో చేర్పించాం. త్వరలోనే కేజీబీవి మంజూరుకు సంబందించి ప్రొసిడింగ్ లేటర్ వస్తుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

– సుప్రియ, ఆర్‌పీఎం జీఈసీవో

శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



జిన్నారం: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

వట్‌పల్లి(అందోల్): జోగిపేట పట్టణంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జి వర్ధంతిని బీజేపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పార్లమెంట్ మాజీ కన్వీనర్ ప్రభాకర్‌గౌడ్, అందోల్ అసెంబ్లీ మాజీ కన్వీనర్ ప్రభాత్‌కుమార్, ఆంజనేయులు యాదవ్, వెంకటరమణ, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు, డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం బీజేపీ నాయకులు ఘన నివాళి అర్పించారు. బొల్లారం మున్సిపల్ పాత బస్తీలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్ సాయికిరణ్‌రెడ్డి, టీ. రవీందర్ రెడ్డి, ఉదయ్‌కిరణ్, బాల్‌సింగ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

జాతరకు ఆర్థిక సాయం



నీలం మధును సన్మానిస్తున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): ఈ నెల 25న గంగమ్మతల్లి జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నామని మత్స్యశాఖ అధ్యక్షుడు మహేశ్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జాతర ఉత్సవాల నిర్వహణకు బీఆర్ఎస్ నాయకుడు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ రూ.లక్ష విరాళం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పూజారి రాజు, వార్డు సభ్యుడు లక్ష్మణ్, వెంకయ్య, సత్యనారాయణ, మల్లేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలోనే ఆనందం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): సామాజిక సేవలో ఉండే ఆనందం మరెందులో ఉండదని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సందిగూడెంలో ఎస్ఎంఆర్ యువసేన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరై దర్గా ప్రహరీ నిర్మాణానికి రూ.50 వేలు విరాళంగా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఎస్ఎంఆర్ యువసేన నిలబడటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ యూసుఫ్ ఖాన్, మహమ్మద్ నజీర్ ఖాన్, మహమ్మద్ అజీస్ ఖాన్, తలారి మధుసూదన్‌లు పాల్గొన్నారు.

ఘనంగా చింతాగోపాల్ పుట్టినరోజు వేడుకలు

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం పట్టణంలో దుర్గా ఫంక్షన్ హాల్లో కుటుంబసభ్యులు, అభిమానులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి అంగరంగ వైభవంగ జరుపుకున్నారు. శంభులింగేశ్వర మందిరం నుంచి దుర్గా ఫంక్షన్ హాల్ వరకు బాజా భజంత్రీలు, డప్పు చప్పుళ్లు, బాణా సంచాలతో భారీ ఊరేగింపుతో ర్యాలీ నిర్వహించారు. సీఐ నవీన్‌కుమార్, తహసీల్దార్ మనోహర్‌చక్రవర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



అభిమానులు, కార్యకర్తలతో చింతా గోపాల్

ప్రజాసమస్యలను వెంటనే పరిష్కరించాలి

మండల సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు టౌన్: సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు ఎంపీపీ సుష్మశ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జెడ్పీటీసీ సభ్యురాలు సుప్రజ, ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అందజేసిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా వ్యవసాయ శాఖ అధికారిణి ఉష మాట్లాడారు. రైతులకు ఈనెల 26వ తేదీ నుంచి రైతుల ఖాతాలో నగదు జమవుతుందన్నారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు బీమా కోసం జూలై 15వ తేదీ తర్వాత దరఖాస్తుచేసుకోవాలన్నారు. అనంతరం విద్యాశాఖ అధికారి ఎంఈఓ రాథోడ్ మాట్లాడారు. ఈ ఏడాది నుంచి విద్యార్థులకు నోటు పుస్తకాలు, రాగి జావ ప్రభుత్వ పాఠశాలలో అందజేస్తారన్నారు. పెద్దకంచెర్ల ప్రభుత్వ పాఠశాలకు నాలుగు అదనపు తరగతి గదులు కావాలని సర్పంచ్ సభ దృష్టికి తెచ్చారు. ఇస్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉందని ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం విద్యాధికారికి తెలిపారు. అనంతరం గ్రామీణ ఆరోగ్య కేంద్రం అధికారి మాట్లాడారు. ఆర్‌హెచ్‌సీ పరిధిలో 27 వేల మందికి కంటి పరీక్షలు చేశామన్నారు. తర్వాత విద్యుత్ సమస్యలపై సభ్యులు మాట్లాడారు. నందిగామలో విద్యుత్ వైర్లు కాలిపోతున్నాయని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని సభ దృష్టికి సర్పంచ్ తెచ్చింది. ఇస్నాపూర్, రుద్రారం గ్రామాల్లో కాలువల డైరెక్షన్ మారుస్తున్నారని, ఇరిగేషన్ అధికారులు పరిశీలించాలన్నారు. ఇస్నాపూర్‌కు క్యాసారం నుంచి వాటర్ పైపులైన్ వేయాలని ఎంపీటీసీ శ్రీశైలం కోరారు. చిట్కుల్ గ్రామంలోని మల్లన్న దేవస్థానం వద్ద మార్కెట్ ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ కోరారు. అంతోదయ లబ్ధిదారులకు మొదటిగా సరుకులు వారికి ఇచ్చే విధంగా చూడాలని సర్పంచ్‌లు కోరారు. బీసీ బంధుకు 600 దరఖాస్తులు వచ్చినట్లు మండల పంచాయతీ అధికారి హరి శంకర్ గౌడ్ తెలిపారు. గంజాయి నియంత్రణకు ఎక్సైజ్ శాఖ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. తన దృష్టికి వచ్చిన ఓ గంజాయి కేసును సభలో వివరించారు. ఓ తల్లి తన కొడుకు గంజాయి మత్తులో వచ్చి ఇబ్బందులు పెట్టేవాడని చెప్పుకుందని చెప్పారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు



సురేశ్ షెట్కార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

హత్నూర (సంగారెడ్డి): రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్ అన్నారు. దౌల్తాబాద్‌లో యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలనను తరిమికొట్టడానికి విద్యార్థులు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. రాజీవ్ గాంధీ ఆన్ లైన్ క్విజ్ పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రియాజ్ అలీ, ఉప అధ్యక్షుడు సందీప్, జిల్లా జనరల్ సెక్రటరీ ప్రేమ్, మెదక్ అధ్యక్షుడు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నారాయణఖేడ్: కొండానాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు సురేశ్ షెట్కార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. దూమ్లానాయక్, శంకర్ నాయక్, మారుతినాయక్, మోతిరాం, నాగ్‌నాథ్, రేఖ్యానాయక్, పుండ్లిక్, రూప్‌సింగ్, రావణ్, చందర్, శివాజీ, వెంకట్‌రెడ్డి పార్టీలో చేరారు. రూప్‌సింగ్, టౌరునాయక్, సుభాష్, దేవీసింగ్, మారెప్ప పాల్గొన్నారు. వెంకటాపూర్ కిషన్‌నాయక్ తండాకు చెందిన ఫిజియోథెరపిస్ట్ శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబీకులను సురేశ్ షెట్కార్ పరామర్శించారు. అబ్బెందకు చెందిన అడివప్ప, రత్నమ్మ దంపతుల కుమారుడు, కోడలు మృతి చెందగా వారి కూతురి వివాహానికి ఆయన హాజరై రూ.5వేల సాయం చేశారు.



ఝరాసంగంలో కురుస్తున్న వర్షం

వర్షం.. కురిసింది

ఝరాసంగం(జహీరాబాద్): ఝరాసంగంతో పాటు వివిధ గ్రామాల్లో జోరుగా వర్షం పడింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. 20 రోజులుగా వర్షాలు ముఖం చాటేయడంతో విత్తనాలు విత్తుకున్న రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. శుక్రవారం కురిసిన వర్షానికి రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

మునిపల్లి(అందోల్): మండలంలో చిరుజల్లులు పడ్డాయి. ఖరీఫ్ సీజన్ కావడంతో పత్తి విత్తనాలు నాటిన నుంచి ఇప్పటి వరకు వర్షం పడకపోవడంతో నాటిన పత్తి విత్తనాలు మొలకెత్తుతాయో లేదోనని ఆందోళన చెందారు. నేడు వర్షం పడడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

సంక్షిప్త వార్తలు

◆ **టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరికే సత్యనారాయణ**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పటాన్‌చెరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా రామచంద్రాపురం పట్టణానికి చెందిన కరికే సత్యనారాయణను నియమిస్తూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ నియామకపత్రాన్ని అందించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరికే సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకువస్తానన్నారు. నియోజకవర్గ, మండల, గ్రామ, మున్సిపాలిటీ, డివిజన్‌లలో కమిటీలను ఏర్పాటుచేస్తామని తెలిపారు.

◆ **తప్పిన ప్రమాదం**

నారాయణఖేడ్: పట్టణంలోని ఎడ్లబజార్‌లో శుక్రవారం తెల్లవారుజామున ఈదురుగాలులకు విద్యుత్ వైరు తెగి మురుగు కాల్వలో పడింది. దీంతో మురుగు కాల్వలో ఉన్న పంది విద్యుదాఘాతంతో మృతిచెందింది. ఉదయం దీన్ని గమనించిన స్థానికులు ట్రాన్స్‌కో అధికారులకు సమాచారం అందించడంతో అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.

◆ **అనుమతుల్లేకుండా మొరం తవ్వకాలు**

హత్నూర(సంగారెడ్డి): గుండ్ల మాచనూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూముల్లో అనుమతుల్లేకుండా కొందరు అక్రమార్కులు రాత్రిపూట మొరాన్ని తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపించారు. రెండు, మూడు రోజుల నుంచి రాత్రివేళ జేసీబీల సాయంతో మొరాన్ని తరలిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు.

◆ **హన్మానాయక్ తండాకు నిధులు మంజూరు**

పుల్‌కల్(అందోల్): హన్మనాయక్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి రూ.5లక్షలు మంజూరు చేస్తున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ రెడ్డి తెలిపారు. శుక్రవారం హన్మనాయక్ తండాలో భవాని మాతా ఆలయంలో బోగ్‌బండార్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ వైస్ చైర్మెన్ జైపాల్ రెడ్డి, సీడీసీ డైరెక్టర్ జైపాల్ నాయక్, ఎంపీటీసీ సుశీల జైసింగ్, సర్పంచ్ సుహాసిని పాల్గొన్నారు.

◆ **కార్పొరేటర్ పర్యటన**

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధి పాత రామచంద్రాపురంలో కార్పొరేటర్ పుష్పనగేష్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కొద్ది రోజులుగా మురుగు రోడ్డుపై పారుతున్నట్లు పాత రామచంద్రాపురం ప్రజలు తన దృష్టికి తెచ్చారన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో డివిజన్‌లో పర్యటించడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

◆ **దర్గాలో ప్రార్థనలు**

మునిపల్లి(అందోల్): మైబు సుబాన్ దర్గాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వడ్ల విజయ్‌కుమార్ ప్రార్థనలు నిర్వహించారు. శుక్రవారం పెద్దలోడి గ్రామంలో మైబుసుబాన్ అల్లా ఆశీర్వాదం తీసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఎమ్మెల్యేగా గెలిచే విధంగా ఆశీర్వదించాలని దర్గాలో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్వతి అశోక్, ఎంపీటీసీ రేణుకా వెంకటేశం, బస్వరాజ్, వీరన్న, దర్గా పెద్దలు, ఉస్సేన్, మైబుసాబ్, పాల్గొన్నారు.

◆ **క్రీడలతో మానసికోల్లాసం**

సంగారెడ్డి టౌన్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని తారా కళాశాల ప్రిన్సిపల్ రత్న ప్రసాద్ అన్నారు. శనివారం తారా కళాశాలలో ఒలంపిక్ రన్ ప్రారంభించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

◆ **విష్ణువర్ధన్ రెడ్డికి సన్మానం**

సంగారెడ్డి టౌన్: న్యాయవాదులకు ఉచిత భోజనం ఏర్పాటు చేసి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డికి శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏడాది కాలం ఉచిత భోజనాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గేష్, కృష్ణ, మాణిక్ రెడ్డి, రాజు, రామ్ రెడ్డి, అరుణ కుమారి, పాల్గొన్నారు.

◆ **పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్**

జహీరాబాద్ టౌన్: పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ గుప్త అన్నారు. చిన్నహైదరాబాద్‌కు చెందిన రాంరెడ్డి ఆరోగ్యం దెబ్బతినడంతో నిమ్స్‌లో చికిత్స చేయించుకున్నాడు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. మంజూరైన రూ.1.50 లక్షల ఎల్‌ఓసీని నామ రవికిరణ్ రాంరెడ్డి శుక్రవారం కుటుంబ సభ్యులకు అందచేశారు.

◆ **విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు**

నారాయణఖేడ్: పంచగామ గ్రామంలో దుర్గామాత ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ, యజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి, న్యాయవాది భోజిరెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

◆ **పరిశ్రమ నిర్మాణంపై ప్రజాభిప్రాయ సేకరణ**



హత్నూర (సంగారెడ్డి): వడ్డేపల్లి గ్రామ శివారులోని సురభి లాబోరేటరిస్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ పరిసర గ్రామ ప్రజలు చేపట్టిన ఆందోళనపై శుక్రవారం పీసీబీ అధికారులు సనత్ నగర్‌లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. వడ్డేపల్లి, ఎల్లమ్మ గూడెం, కోనంపేట సాదుల్ల నగర్, చింతల చెరువు నుంచి ప్రజలు తరలివెళ్లారు. పీసీబీ చీఫ్ ఇంజనీర్ రఘు, సంగారెడ్డి ఈఈ గీతలు చర్చించారు. ఆ పరిశ్రమ సీఎఫ్ఈ, సీఎఫ్ఓ అనుమతులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయంటూ అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు రైతులు తెలిపారు. అక్కడ పరిశ్రమ నెలకొల్పితే ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని, సారవంతమైన నిస్సార భూములు సేద్యానికి సైతం పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందని రైతులు గోడు వెల్లబోసుకున్నారు. ఈ విషయంలో న్యాయం చేయాలని అధికారులను వారు కోరారు.

◆ **సేవచేయడమే ప్రధాన లక్ష్యం**

సదాశివపేట(సంగారెడ్డి): సేవ చేయడమే అన్నఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని వ్యవస్థాపక అధ్యక్షుడు కోదూరి శరత్‌చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని భవిత్ జూనియర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ చంద్ర మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. బీపీ, షుగర్, ఈసీజీ, గుండె సంబంధిత పరీక్షలు, నరాలు, పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **స్వల్పగాయాలు**

సంగారెడ్డి టౌన్: కారును లారీ ఢీకొన్న సంఘటన శుక్రవారం సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పోతిరెడ్డిపల్లి జాతీయ రహదారిపై ప్లైఓవర్నుంచి వెళ్తున్న కారును వెనుక నుంచి లారీ ఢీకొనడంతో కారు పల్టీ కొట్టింది. కారులో ఉన్న వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిని ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

◆ **డివిజన్ సమస్యలు పరిష్కారానికి కృషి**

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో పర్యటించి కాలనీ వాసుల సమస్యలు తెలుసుకున్నారు. పటాన్‌చెరు పాత మార్కెట్ వద్ద మంజీర నీరు లీకేజీ అవుతుందని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో అతను వెంటనే సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. బండ్లగూడలో అనారోగ్యంతో బాధపడుతున్న మల్లేశ్‌ను పరామర్శించారు.

◆ **గర్భిణులకు న్యూట్రీషన్ కిట్స్ అందజేత**



కల్హేర్(నారాయణఖేడ్): గర్భిణులకు పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం 'న్యూట్రికిట్స్'అందుబాటులోకి తెచ్చిందని వైద్యాధికారి విజయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం సిర్గాపూర్ పీహెచ్‌సీలో న్యూట్రికిట్స్‌పై అవగాహన కల్పించారు. సోమవారం నుంచి గర్భిణులకు అందజేస్తామని ఆయన తెలిపారు. .

◆ **బస్సుపాస్‌ల కోసం పాఠశాలల వద్దకే మొబైల్ టీంలు**

నారాయణఖేడ్: విద్యార్థులకు ఉచిత బస్సుపాసులను పాఠశాలల వద్దకు వెళ్లి అందించేందుకు మొబైల్ టీంలను ఏర్పాటు చేసినట్లు ఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కనీసం 50 మంది పిల్లలు ఉంటే అక్కడే వారికి బస్సుపాసులు అందజేస్తామన్నారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సంబంధించి ఒక్కఫొటో, బోనాఫైడ్‌లను దగ్గరపెట్టుకోవాలని సూచించారు